ప్రేమ

యస్ రాము సుబ్బారావు

హస్తకాంలో కుస్తీ పట్టిన మొదడుకి కాస్త విశ్రాంతి కలిగిద్దామని వచ్చాం నేను, రవి, రాజా.

మా కందరికీ విశ్రాంతిఉంది. కాని మాకు విశ్రాంతి లేదన్న ఉక్రోషంతో సముద్రపు కెర టాలు ఉవ్వెత్తుగా వడ్డుకు దూసుకువచ్చి వాటి శ్రమ చిహ్నంగా నురుగును వడ్డున వదలి, ఆడ పిల్ల బాధ్యత తీర్చిన తలి దండ్రులలాగ వెనక్కి వెళ్ళి పోతున్నాయి.

"ఇక్కడ కూర్చుందాంరా రామం!" అన్నాడు రాజా హఠాత్తుగా.

ఏదో విశేషం ఉండాలని చుట్టూ పరిశీలిం చాను. మాకు కొద్ది దూరంలోనే నలుగు రమ్మా యిలు ఉల్లాసంగా కబుర్లు చెప్పుకుంటున్నారు. 'అసలు కారణం యిదా!' అనుకున్నాను.

అందులో ఒక తెల్ల చీరమ్మాయి గురించి అపు లేకుండా చెప్పుకుపోతున్నారుడు రాజా.

"ఒరేయ్! నోర్ముయ్!" అని గద్దించాను.

"నీకేం తెలుసురా. ఆ అమ్మాయి గురించి. ఆ పాము కుబుసంలాంటి తెల్లని చీర, దానికి పరి పోయే తెల్లని సిల్కు బ్లౌజు!......అబ్బా! వర్ణించ లేనురా!......." "ఆగరా! ఆగు! ఒరేయ్ నాయనా అనవసరంగా మూర్ఛ పోక అసలు సంగతి సరిగా చెప్పేడు."

"ఏం చెప్పనురా! ఆ అమ్మాయి నాకు తొలి దర్శనమిచ్చినప్పుడే నా గుండె గాయం చేసేసింది! ఆమెకోసం ఎంతో తహ తహ లాడుత్తున్నాను. ఎక్క డైనా కనుపిస్తుందేమోనని, ఆ అమ్మాయితో పరి చయం చేసుకోవాలని......"

"వెర్రి మొర్రి వేషాలెయ్యక, ఆ అమ్మాయి గురించి తెలిసింది చెప్ప గలిగితే చెప్పు."

"అయితే వినండిరా! ఆ అమ్మాయి పేరు సరళ. చాలా బాగుంటుందిరా."

"బాగుంటుందేమిటిరా నీ మొహం. ఎదురు గుండా కనుపిస్తోందిగా!" మధ్యలోనే నేను అడ్డు తగిలాను. వాడే విషయమైనా చెప్పుకుపోతున్నప్పుడు మధ్యలో అడ్డు తగులుతూండడం నా కలవాటు.



అనూరాధకు ప్రేమలేఖ వ్రాసిన ప్రబుద్ధుడు ఎవరు? నిజం తెలిసిన తరువాత కలిగిన పరిణామమేమిటి?

రాజు సీరియస్‌గా "రామం! నువ్వు మధ్యలో మాట్లాడకురా—'పానకంలో పుడకలాగ! నా ఏడు పేదో నన్నేడవనీ,'' అంటూ తిరిగి తన ధోరణిలో ముందు కుపక్రమించాడు.

"సరళ యీ యేడాదే యింగ్లీష్ ఆనర్సులో చేరింది. చాలా సరదాగా ఉంటుంది. ఆ నవ యౌవన జవ్వని వయ్యారంగా హంసలా నడుస్తున్నప్పుడు ఆ నడకలోని తళుకు, బెళుకు చూస్తుంటే..."

"నీ కవిత్వం ఏడ్చినట్లే ఉంది"

"ఏం చెయ్యన్రా! నా కంతకంటే కవిత్వం రాదు మరి! నా హృదయం నా దగ్గరుండనని మారాం చేస్తోందిరా! దాన్ని ఆమె దగ్గరకు వెళ్ళకుండా ఆపడం నా శక్యంకాదు. రవీ! నువ్వు నాకొక్క చిన్న సహాయం చేసి పెట్టాలిరా. మళ్ళీ ఏనాడూ నీ ఋణం....." ప్రాధేయపడుతున్నట్లడుగుతున్నాడు రాజు.

ఇంతలో ఆ అమ్మాయిలు నలుగురూ వెళ్ళిపోడానికి లేచి నిలబడ్డారు. అప్పుడు చూశాను. వాళ్ళతో మా క్లాసుమేటు అనూరాధకూడా ఉండటం. వాళ్ళు వెళ్ళిపోయారు. రాజు నీరసించిపోయాడు. బతువుగా బయలుదేరేం మేమూను.

* * *

రవి, రాజు, నేను ఒకే రూంలో ఉంటున్నాం.

రవి, నేను ఒక ఊరి వాళ్ళమే. మే మిద్దరు చిన్నప్పటినుంచి కలసి మెలసి తిరిగే వాళ్ళం. వాళ్ళ కుటుంబం మధ్య తరగతి లోకే వస్తుంది. రవి వాళ్ళనాన్నగార్ని నేను బాగా ఎరుగుదును. జీవితంలో ఎక్కువగా కష్ట పరంపరనే ఎదుర్కొన్నా డాయన. సాధారణమైన పంచ, చొక్కాతో, ఎప్పుడూ చిరు నవ్వు ముఖంతో అందరితోనూ చనువుగా ఉంటూ



ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ - సికిందరాబాదు

ఇందుకు ముఖ్యకారణము కుటుంబమంతా రెమి టూత్‌పేస్టు వాడుచున్నారు. దానినిండు నురుగు మీ దంతములను చాల తెల్లగా వుంచును. దానికిగల సువాసన వాడిన తరువాత చాలాకాలం మీ నోటియందుండును.

రెమి
టూత్ పేస్ట
(అజులిన్‌తో)
పౌడరుగాకూడా డబ్బాలలో అమ్మబడును.
రెమి ప్రాడక్ట్సు, ఇండియాలో తయారు
RP 933

రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోను 41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గంటలవరకు వినండి.

రాయన. రవి బి. యస్. సి. ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యాడని వినగానే ఆనందంతో ఆయన హృదయం దాని అవధుల్ని దాటింది. అందుకనే ఆర్థికంగా వెనుకబడినా రవిని యమ్మెస్సీ, కెమిస్ట్రీలో విశాఖలో జాయిన్ చేశారాయన. తన గృహ పరిస్థితుల నర్థం చేసుకున్న రవి కూడా శ్రద్ధగానే చదువుతున్నాడు. అందుకేనేమో రవి అంటే నాకంత అభిమానం, ఆత్మీయతాను. వాడప్పుడప్పుడూ కథలు కూడా రాస్తుంటాడు.

రాజు స్ఫురద్రూపి. అందగాడు. విశాలమైన నుదురు, ఉంగరాల జుట్టు, పొడవుకుతగ్గ దేహం, దానికితగ్గ అంగ సౌష్ఠవం—యివన్నీ రాజు అందగాడని నిరూపిస్తాయి. వాడు ఫైనల్ ఆనర్సు యింగ్లీషు చదువుతున్నాడు.

మేం ముగ్గురం బాగా సన్నిహితులమయ్యాం. మాలో అభిప్రాయ భేదాలే లేవు. మా స్నేహం అటువంటింది.

ఒక రోజు......

నేను కాలేజీనుంచి రూం కొచ్చేటప్పటికి రవి విచారంగా కూర్చునున్నాడు.

"ఏంరా! అలాగున్నావు?"

"ఏం లేదు"

ఆ జవాబులో నాకు మునుపటి ఉత్సాహం, ఉల్లాసం, కనుపించడంలేదు. ఏదో వెలితి ఉన్నట్లుంది.

"ఒంట్లో బాగు లేదా!" వాడివంటిమీద చెయ్యి వేస్తూ అన్నాను.

"అబ్బే! బాగానే ఉందే!" వాడి గొంతుక తడబడుతున్నట్లుంది.

వాడి నా స్థితిలో వదిలి వేయడం నాకు సంతృప్తిగా లేదు. వాడినుంచి సరైన జవాబు రాబట్టాలి. మళ్ళీ మళ్ళీ అడగ్గా అసలు విషయం చెప్పడం ప్రారంభించాడు.

ఈవాళ ఉదయం నేను వారం రోజుల క్రితం తెచ్చిన 'పెయింటింగ్స్' బుక్ రిటర్న్ చేద్దామని లైబ్రరీ కెళ్ళాను.

అక్కడ—

"మిస్టర్! యిందులో కొన్ని కాగితాలు చింపేశారు" అన్నాడు కౌంటరు దగ్గర క్లర్కు.

"అబ్బే! నాకేం తెలియదండి"

"ఏమో మీరు లైబ్రరియన్‌గార్ని మీటయి తగిన సంజాయిషి యిచ్చుకోండి" అన్నాడు క్లర్కు.

తడబడుతున్న అడుగులతో అదిరే హృదయంతో లైబ్రరియన్‌గారి రూంలో అడుగు పెట్టాను. ఆయన చాలా కోపంగా ఉన్నారు. నేను వచ్చిన కారణం చెప్పాను.

"ఏమోయ్! యీ లైబ్రరీ నీ తాతగారి సొమ్మనుకున్నావా, నీ యిష్టం వచ్చినట్లు పుస్తకాల్లో కాయితాలు చింపడానికి" కొంచెం కటువుగానే అడిగారు.

తడారిపోయిన గొంతుతో మళ్ళీ కౌంటరు దగ్గిర సమాధానమే యిచ్చాను.

"ఏమిటోయ్ తెలిసేది. నీకామాత్రం బుద్ధుండక్కర్లా! నీలాటి వాళ్ళుండడం యీ యూనివర్శి

టికే విలువు తక్కువ. ఈ బుక్ ఖరీదెంతో తెలుసా. 40 రూపాయలు. నీకు పది రూపాయలు పైన వేస్తున్నాను. మొత్తం ఏభై రూపాయలు రేపు కౌంటరు దగ్గర కట్టెయ్" అధికార హోదాలో ఆయన తన కర్తవ్యాన్ని నిర్వహించారు. నేనేం మాట్లాడ లేకపోయాను. బరువెక్కిన హృదయంతో, చెదిరిన మనస్సుతో రూంకు చేరుకున్నాను. డబ్బు విషయం ఎల్లా ఉన్నా, లైబ్రరియన్‌గారి సూటీ పోటీ పలుకులు నా హృదయంలో ములుకుల్లా గుచ్చుకున్నాయి. వాటిని రూపుమాపి నా హృదయంలోని బాధను అణగార్చడానికి అశక్తుడనౌతున్నాను.

రవి యింకేమీ మాట్లాడలేకపోయాడు. నేను జరిగింది వినగానే క్రుంగిపోయాను. ఏమైనా వాడిని ఊరడించడం నా కర్తవ్యం అనుకుంటూ వాడిని సమీపించాను.

"రవీ! నీ వింత చిన్న విషయాని కంత ప్రాధాన్యతనిచ్చి బాధ పడతావెందుకురా? లైబ్రరియన్ గారు నిన్ను మందలించడంలో తప్పేమీలేదు. ఆయన తన కర్తవ్యాన్ని నిర్వహించారు. ఇక ఎటొచ్చీ ఎవరు కాయితాలు చించారనేదే సమస్య. దీనికి నువ్వేమీ బాధపడకు. నిజం నిలకడమీదే బయట పడుతుంది."

ఈ మాటలన్నీ వ్యర్థమని నాకు తెలుసు. నా యీ ఊరడింపు వాక్యాలు వాడి హృదయంలో రేగుతున్న అశాంతిని రూపుమాపలేవు. వాడి ఏకాంతాన్ని భంగం చెయ్యడం యిష్టంలేక బయటకు వచ్చేసాను.

ఒక విషయం మాత్రం నన్ను పట్టుకొని పీడిస్తోంది.—ఎవరు చేశారీపని? ఒకవేళ రవే చింపాడేమో. ఛ! ఛ! వాడటువంటి పని చెయ్యడు. అటువంటి ఆలోచన వచ్చినందుకు నన్ను నేనే తిట్టుకున్నాను. మరెవరు చింపారు? ఆ పుస్తకాన్ని నేను కూడా చూశాను. అందులో అద్భుతమైన చిత్రాలున్నాయి. ఆ బొమ్మలను చూస్తుంటే కొన్ని స్వంతం చేసుకోవాలనిపిస్తుంది.

ఇంకా ఏవేవో ప్రశ్నలు బయలుదేరి నాలో నాకే కంగారు కలిగిస్తున్నాయి. బుర్ర వేడెక్కిపోయింది. కాఫీ తీసుకునేందుకు కాంటీన్ కెళ్ళాను. కాఫీ స్విప్ చేస్తున్నప్పుడు కూడా వెనుకటి ప్రశ్నలే నాలో తిరిగి తలలెత్తుతున్నాయి.

"రామం!"— ఎవరో పిల్చారు. తలెత్తి చూసాను. "ఓ రాజా! నువ్వా! రా! కూర్చో!" అన్నాను యాంత్రికంగా.

"ఇవాళ రవిని లైబ్రరియన్ తిట్టాడుటగా!"

"అవును" అన్నాను ముక్తసరిగా.

"అందుకనే కామోసు! యివాళ నాతో గొడవ పెట్టుకున్నాడు. ఇడియట్! నాతో చెప్తే ఆ 50 రూపాయలు వాడి మొహాన్ని పారేసేవాడినిగా...." ఇంకా ఏదో అనబోతున్నాడు.

"అసలేం జరిగింది? నీకు, రవికి మధ్య ఏమైనా గొడవ జరిగిందా?" ఆత్రుతగా అడిగాను.

"అవును. అక్షరాల అంతే జరిగింది. రవి నేనే ఆ కాయితాలు చింపేశానన్నాడు. నా కంతగతేం పట్టింది. చేసింది తప్పుపని కాకుండా యిదొకటా మళ్ళా. వాడికి నా సంగతి పూర్తిగా తెలియదను కుంటాను. వాడి సంగతి చూస్తా! వస్తా!" అంటూ విసురుగా వెళ్ళిపోయాడు.

వాడి ఆఖరి వాక్యంలో పెద్ద విశేషమున్నట్లనిపించింది నాకు. వాళ్ళిద్దరికీ మధ్య చాలా పెద్ద గొడవే జరిగుండాలి అనుకున్నాను.

నేను రూం కెళ్ళాను. రవి రూంలోనే వున్నాడు. "రవీ! నువ్వు 'పెయింటింగ్స్' బుక్‌ని ఎవరికైనా యిచ్చావా?" అన్నాను డిటెక్టివ్‌లా.

"లేదు" అన్నాడు క్లయింటు లా వాడు.

"అంటే అది మన రూం దాటి బయటకు పోలేదన్నమాట"

"అవును"

వెంటనే ఒక నిశ్చయానికివచ్చి రూం తలుపు లోపల గడియపెట్టాను. రాజుకు సంబంధమైన వన్నీ క్షుణ్ణంగా గాలించాను. ఆ విధంగా చెయ్యడం తప్పని నాకు తెలుసు. కాని తప్పదు. ఎంత గాలించినా ఫలితం శూన్యం. అక్కడే కుర్చీలో కూర్చున్నాను. మనస్సంతా చెప్పరాని ఆవేదనతో నిండిపోయింది. ఎదురుగా రాజు టేబుల్ పైనున్నవాడి ఫోటో నన్ను చూసి "ఓడిపోయావం"టూ హేళనతో నవ్వుతున్నట్లుంది. చింపిన కాగితాలేమయ్యాయి? ఏమవుతాయి. అసలు విషయం బయట పడిన తర్వాత ఆ కాయితాలు తన దగ్గరే ఉంచుకుంటాడా? ఊహుఁ తెలివైన వాడెవ్వడూ అలా ఉంచడు. చింపిపారేస్తాడు. ఎదురుగా టేబుల్ క్రిందనున్న చిత్తు కాగితంబుట్ట నా దృష్టిని ఆకర్షించింది. ఆత్రుతగా ఆ బాస్కెట్‌లోని కాగితాలను నేలమీద వంపి ప్రతి కాగితం క్షుణ్ణంగా గాలించాను. నేననుకున్నట్లుగానే నాకు రెండు నలిపి పడేసిన చిత్రాలు దొరికాయి. అవి 'పెయింటింగ్స్' బుక్‌లోని కాయితాలే. సందేహంలేదు. ఆ చిత్రాలు చాలా రమ్యంగా ఉన్నాయి. కాబట్టే వాడికి వాటిని చింపేయాలని బుద్ధిపుట్టింటుంది. ఆ కాగితాలు రవికి చూపిద్దామని ప్రక్కకు తిరిగాను. వాడెప్పుడో వెళ్ళిపోయినట్టున్నాడు. ఆ కాగితాలు చూసినప్పుడేనా వాడి మనస్సు ఊరట కల్గుతుంది. వాడు ఊహించింది అక్షరాలా నిజమని తెల్సినప్పుడైనా దుఃఖాన్ని దిగమింగుకుంటాడేమో.

ఇద్దరు పిచ్చివాళ్ళు చీకటిలో కూర్చున్నారు. ఒకడు జేబులోంచి టార్చితీసి ఆకాశంవైపు ప్రసరింపజేసాడు. అపుడు రెండవ వాడు ఇలా అన్నాడు: 'నువ్వు ఆకాశానికి దారివేశావు. నేను దాన్నిబట్టి పైకి వెళ్ళిపోగలను తెలుసా!

మొదటివాడు :- ఏదీ వెళ్ళు చూద్దాం.

రెం. వాడు :—వెధవా! నేను వెళ్తాఉంటే లైటుఆర్పేద్దామనా. నేను క్రింద పడిపోనూ!

ద్విభాష్యం రాజేశ్వరరావు,
(యలమంచిలి)

* * *

ఆ రోజు ప్రొఫెసరుగారి క్లాసు జరుగుతోంది. రవి శ్రద్ధగా ఆయన చెప్పేది వింటున్నాడు. ఇంతలో ఒక ప్యూనువచ్చి ప్రొఫెసరుగారికొక చీటీ యిచ్చాడు. అది చదవగానే ఆయన "మిస్టర్ రవీ! ప్రిన్సిపాల్ వెంటనే రమ్మంటున్నారు!" అన్నారు. రవి మౌనంగా లేచి బయటకు వచ్చాడు. క్లాసులో అందరూ రవిని వింతగా చూసారు.

ప్రిన్సిపాలుగారెందుకు రమ్మన్నారో రవి కర్థమవడంలేదు. తానింకా లైబ్రరీలో డబ్బుకట్టలేదు. ఆ విషయం లైబ్రరియన్‌గారు ప్రిన్సిపాలుగారికి రిపోర్టు చేశారేమో! రవికి శరీరమంతా ముచ్చెమటలు పోశాయి.

ఎలాగో తన్ను తాను నిలద్రొక్కుకుంటూ ప్రిన్సిపాలు గారి గదిలో ప్రవేశించాడు. ఆయన ప్రక్కనే అనూరాధ కూడా నిలబడుంది. ఆమె తనను మింగేద్దామన్నంత కోపంగా చూస్తోంది. ఇతని రాకను గమనించి ప్రిన్సిపాలుగారు ముఖం చిట్లించారు. ఒక కాగితాన్ని తీసి చూపిస్తూ,

"మిస్టర్ రవీ! ఇది నువ్వు రాసిందేనా?" కటువుగా ప్రశ్నించారు.

ఆ కాగితాన్ని చూడగానే రవికి కళ్ళు బైర్లు కమ్మినట్లనిపించింది.

"అవునండి" నూతిలోనుంచి మాట్లాడుతున్నట్లుంది కంఠం.

"మర్యాదగా చదువుకుంటున్న అమ్మాయికి యిటువంటి లవ్ లెటర్స్ వ్రాయడానికి సిగ్గుండొద్దటయ్యా? ఊఁ! దీనికి సంజాయిషి యేమిచ్చుకుంటావ్?"

"ఆ ఉత్తరం నేను వ్రాసిందే కానండి.... ఆ అమ్మాయికి మాత్రం నేను......"

"ఆ ఉత్తరం నువ్వే వ్రాశానని ఒప్పుకుంటూ పైగా యింకేదో మాట్లాడతావేమిటి? ఎడ్రసు కూడా క్రింద యిచ్చి. దాని పర్యవసానం ఆలోచించే చేసావా యీ పని?"

"నన్నొక్క విషయం చెప్పనియ్యండి సార్!"

"ఒక్క విషయంకాదు. అర విషయం చెప్పినా నే నిప్పుడు వినను. తల్లి దండ్రులు కష్టపడి, కడుపు మాడ్చుకుని, బిడ్డల పురోభివృద్ధికోసం తమ రక్తాన్ని చెమటగా వోడ్చి సంపాదించిన డబ్బు పంపిస్తూంటే, చిద్విలాసంగా చిల్ల పెంకుల్లా డబ్బు ఖర్చు పెట్టడం తెలుసు మీకు."

"సార్"

"ఇంకా యేమిటయ్యా! చేసింది తప్పుపనికాక వ్యర్థసంజాయిషిలతో నన్ను మోసపుచ్చాలనుకుంటున్నావా? గౌరవం, ప్రతిష్ఠ, యీ ప్రపంచంలో పుట్టిన ప్రతిప్రాణికి ఉంటాయి. ఆ రెంటినీ నిలబెట్టుకున్ననాడే ప్రయోజకుడవుతాడు మానవుడు. ఆ ప్రయోజకత్వం సంఘం

పోకడనుబట్టి చేర్చుకుంటారని యీ విశ్వవిద్యాలయాలయొక్క ఆశయం. కాని ఆ ఆశయాలన్నిటిని అణగద్రొక్కి కేవలం తప్పుడు మార్గాలనే ఏరుకుంటూ, మమ్మల్ని మోసపుచ్చుతూ, మీరు మోసపోతున్నారు. నీ యీ నేరానికి నా సహాయం లభించదు. నిన్ను వెంటనే యీ యూనివర్శిటీనుంచి పంపించి వేస్తున్నాం. యిదుగో కాగితం''

రవి వణికిపోయాడు. అభిమానం అడ్డొచ్చినా లెక్కచేయక అసలు విషయం చెప్పడానికి అవకాశమిమ్మంటూ ప్రాధేయపడ్డాడు. కాని లాభం లేకపోయింది. ప్రిన్సిపాలుగారి హృదయం కరగలేదు. తన నిశ్చయానికి తిరుగు లేదన్నారు. రవి భారంగా అడుగులు వేసుకుంటూ రూంకు చేరుకున్నాడు.

* * *

రవి రాధకు, లవ్ లెటర్ వ్రాశాడనే విషయం యూనివర్శిటీఅంతా పాక్కిపోయింది. నాకూ యీ విషయం తెలిసింది. నేను నమ్మలేదు. రూంకు వెళ్ళి రవిని జరిగిందేమిటో చెప్పమన్నాను. రవి మాట్లాడలేదు.

''ఇంతకీ జరిగిందేమిటో చెప్పరా! ఊరికే అలా బాధ పడతావెందుకు? లవ్ లెటర్ నిజంగా నువ్వు రాశావా?'' అన్నాను.

''అవునురా! నేను వ్రాసినదే'' అంటూ ఆ ఉత్తరం ఎప్పుడు, ఎందుకు వ్రాసిందీ నాకు జ్ఞాపకం చేసాడు. ప్రిన్సిపాలుగారి రూంలో జరిగిన గొడవంతా చెప్పాడు. అవును. ఇప్పుడు నాకు గుర్తొచ్చింది. ఆ ఉత్తరం వ్రాస్తున్నప్పుడు నేను కూడా దగ్గరున్నాను. నిజం తెలియగానే నాకు చాలా బాధ కల్గింది. ఎవరికైనా అంతే. ఇంతకూ రవి దురదృష్టవంతుడు. విధి వాడిపైన ఒకటి తర్వాత ఒకటిగా అభాండాలు కురిపిస్తోంది. మూలిగే నక్కపైన తాటిపండు పడినట్లుంది వాడి పరిస్థితి. దానికి మనమేం చేస్తాం!

''ఒరేయ్! జరిగిందానికి విచారిస్తూ కూర్చుంటే ప్రిన్సిపాలుగారు తిరిగి నిన్ను చేర్చుకుంటారా? లాభం లేదు. ఇకముందు కర్తవ్యం గురించి ఆలోచించు'' అన్నాను ఊరడిస్తూ.

''ఏం చెయ్యమంటావురా?'' అన్నాడు బాధగా.

''బంగారు వస్తువులు లేనప్పుడు బంగారంలా కనుపించే నకిలీ వస్తువులతో సంతోష పడాలి! నీ యీ దురదృష్టాన్ని మర్చిపోయి బి. యస్. సి. ఫస్ట్‌క్లాస్ డిగ్రీతో సంతోషించు. కర్తవ్యపాలన మనది. ఫలిత ప్రసాదం భగవంతుడిది. ఊఁ! సరే! తరవాత సంగతాలోచిద్దాం. కాఫీ తాగొద్దాం నడు'' మే మిద్దరం కాంటీనుకు దారితీశాం.

మానాన్నగారికి తెలుసున్న ఒకాయన దగ్గరకు వెళ్ళి రవి సంగతంతా చెప్పాను. ఏదైనా ఉద్యోగం వేయించమని అడిగాను. ఆయన మా నాన్నగారిమీదుండే అభిమానం, నామీద వాత్సల్యంకొద్దీ రవికి ఒక కంపెనీలో ఉద్యోగం యిప్పించారు. వాడికి ఉద్యోగం యిచ్చేవరకూ నా రూంలో అట్టే పెట్టుకున్నాను. వాడికి ఉద్యోగం రావటంతో మా యిద్దరి ఆనందానికి అవధులు లేకపోయాయి. వాడు కూడా జరిగిపోయినదంతా ఒక పీడ కల అనుకుని గతాన్ని మర్చిపోడానికి ప్రయత్నిస్తున్నాడు. అంతవరకూ

ప్రేమ లేఖ

ఎంతో సన్నిహితంగా ఉండి స్నేహం అంటే ఏమిటో నేను తెలుసుకోడానికి అవకాశం కల్పించినవాడు దూరమవుతున్నాడంటే బాధ కల్గడం సహజం. రోజు లిట్లాగే భారంగా దొర్లిపోతున్నాయి.

* * *

''రామంగారూ!.......'' ఎవరిదో పిలుపు వినపడింది. నన్నింత సన్నిహితంగా పిలిచే ఆడవాళ్ళెవరా అనుకుంటూ వెనక్కు తిరిగాను. ఆమె అనూరాధ. ఆమెను చూడగానే నాకు కోపం వచ్చింది. రవి వినాశానికి కారణభూతురాలైనందువల్ల ఆమెను చూడగానే అదొక రకమైన ఏహ్యభావం కూడా కలిగింది.

''మీరు నన్నేనా పిలిచారు!'' నన్ను కాదేమో నన్న అనుమానంతో అడిగాను.

ఒక చేనులోబడి ఒకాయన వెళ్లిపోయి బాట చేరుకున్నాడు. రైతు అదిచూచి కోపంతో తొందర తొందరగా వెంటపడి, "ఏమయ్యా, కళ్లు కనిపించ లేదా? మొక్కలు తొక్కుకుంటూ వెళ్లేవు?" అన్నాడు. రైతుతో ఆయన, "మరి మీరుకూడా ఇప్పుడలాగే వచ్చేరు కదండీ" అన్నాడు తాపీగా. ఆ రైతు తెలివి తెచ్చుకొనేసరికి అతను ఆ బాట మలుపు తిరిగిపోయాడు.

— వ (టి. వల్స)

''ఆ! అవును. మిమ్మల్నే పిలిచాను. నిన్న ప్రొఫెసరుగారు న్యూటాపిక్ బిగిన్ చేశారట. నిన్న నే నాబ్సెంటయ్యాను. మీ నోట్సిస్తారా?''

ఆమె చొరవకు కొంచె మాశ్చర్యం కలిగింది. అసలు అటువంటి అవకాశం కోసమే చాలమంది కుర్రాళ్ళు ఎదురు చూస్తుంటారు. నేనేకోవకు చెందినా ఆమెతో మాట్లాడడానికి మాత్రం కొంచెం కష్టం కలిగింది.

''మీరు నా నోట్సే తీసుకోడానికి కారణం!'' కొంచెం కటువుగానే అడిగాను.

''సారీ! మీ నోట్స్ బాగా ఉంటాయని అడిగాను. మీకు కష్టంగాఉంటే మానెయ్యొచ్చు. చొరవ తీసుకొని అడిగినందుకు క్షమించండి!'' ఆవేశంతో మాట్లాడింది అనూరాధ.

నేను తొందరపడి ఆమెతో నిష్కర్షగా మాట్లాడినందుకు నొచ్చుకున్నాను. ఆమెకు క్షమాపణలు చెప్పుకుని నోట్సు యిచ్చాను. థాంక్స్ చెప్పి ఆమె పోయింది. నాలో ఏవేవో ఆలోచనలు తలలెత్తాయి. రవి లవ్‌లెటర్ వ్రాసినందుకే ఆమెకు వాడిమీదంత కోపమొచ్చిందే! ఒక వేళ యీామెకు అసలు విషయం తెలిసినట్లైతే ఎంత బాధ పడుతుందో! ఆమె బాధ పడాలి. అప్పుడే ఆమెకు రవిపైన సదభిప్రాయం కలుగుతుంది. నాకు కావలసిందీ అదే. అప్పుడే నా మనసుకు నిజమైన ఆనందం, తృప్తీ కలుగుతాయి. మళ్ళీ ఆమె కనుపించినప్పుడు అసలు విషయం చెప్పి ఆమెకు రవిపైగల ఏహ్యభావాన్ని నిర్మూలించాలనే నిశ్చయానికి వచ్చాను.

* * *

కన్నుల విందుగా కలకల్లాడే బీచి ఆరోజు తండ్రి కోపానికి గురైన బిడ్డలావుంది. అక్కడక్కడ పల్చగా ఉన్నారు జనం. మధ్య మధ్య ఉరుముతోంది. ఎప్పుడైనా వాన రావచ్చు. నా మనస్సు కూడా అదే విధంగా ఉంది. ఏదో చెప్పలేని భయం, ఆందోళన నన్నావరించింది. నే చేసిన పని తప్పేమీ కాదు. నేను సరైన పనే చేశాను. ఆమె బాధ పడడమే నాకు కావల్సింది. ఇంతలో పెద్ద ఉరుము ఉరిమింది. నా ఆలోచనలు తెగిపోయాయి. ఎక్కడో పిడుగుపడి ఉండాలి. దూరంగా సముద్రంలో తేలుతున్న నావలు కెరటాలతోపిడికి ముందు వెనుకలకు ఊగుతూ ఎప్పుడు మునిగిపోతాయో నన్నట్లున్నాయి. ఎంత త్వరగా వడ్డుకు వద్దామన్నా అవి రాలేకపోతున్నాయి. నా మనస్సులో ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయి.

ఆరోజు నన్ను బీచిలో 'స్కాండల్ పాయింట్' దగ్గర కలుసుకోమని అనూరాధకో చీటీ రాసి నోట్సులో పెట్టిచ్చాను. డైరెక్టుగా రమ్మని అడిగితే ఏమైనా అనుకుంటుందని భయమేసింది. కొంపదీసి ఆ స్లిప్ కూడా తీసికెళ్ళి ప్రిన్సిపాలుగారికివ్వదుగదా!

ఇంతలో ఆమె వచ్చింది.

''మాట ప్రకారం వచ్చేశారే! కూర్చోండి'' అన్నాను ధైర్యంగా. ఆమె నాకు కొద్ది దూరంలో కూర్చుంది.

''ఎందుకు రమ్మన్నారో చెప్తారా?'' ఆమె ప్రశ్నించింది.

''ఓహో .... అసలు విషయం మీకు చెప్పలేదుగా. మిమ్మల్ని నేనీ విధంగా రమ్మన్నందుకు మన్నిస్తారనుకుంటా!'' అన్నాను.

''పరవాలేదు చెప్పండి'' అభయమిస్తున్నట్లుగా అంది.

''మనం కొన్ని కొన్ని సందర్భాల్లో చాలా తెలివైన వాళ్ళలా ప్రవర్తించాం అనుకుంటాం. మీరేమంటారు?'' అన్నాను ఆమె కేసి చూస్తూ.

''అవును. అందులో ఆశ్చర్యం ఏముంది?'' అంది అమాయకంగా.

''కాని మన ఆ తెలివైన ప్రవర్తనయొక్క పరిణామం దారుణంగాఉంటే మనస్సు ఏ విధంగా ఉంటుందంటారు?''

''తప్పటడుగు వేశామేమోనని బాధపడతాం''

''ఆబాధవల్ల మనస్సుకి కాస్త శాంతి ఉంటుందంటారా?''

''చేసిన తప్పు తెలుసుకొని పశ్చాత్తాపపడినవాడే మనసుకు శాంతి ఉంటుంది. అయినా యీ ప్రశ్నలు ఎందుకడుగుతున్నారో అర్థం కావటం లేదు. మీరు నన్నెందుకు రమ్మన్నారో చెప్తే త్వరగా

పోతాను. అసలే వర్షం వచ్చేటట్లుంది."

"అవును. ఈ ఉపోద్ఘాతమంతా ఆ విషయానికి నాందీ ప్రస్తావన" అంటూ మరో ప్రక్కకు తిరిగి చెప్పడం ప్రారంభించాను.

"మీకు రవి తెలుసుననుకుంటాను. బహుశా ఆ వ్యక్తిని మీరు ఏనాడో మర్చిపోయి ఉంటారు. కాని అదే వ్యక్తి ఎందరో మనస్సులకు హత్తుకుపోయాడు. నిజా నిజాలు తెలుసుకోకుండా తాత్కాలికోద్రేకంలో అంతా వాడిని అధోగతి పాలు చేశారు. నాకు తెలుసు మీకు రవిమీద ఎంత కోపం వుందో. పౌరుషంఉన్న స్త్రీ అలా చెయ్యడంలో తప్పులేదుకాని, కొంచెం వివేకం ఉపయోగించవలసింది. మీరు చదువుకున్నవారు. విజ్ఞాన సంపన్నులు. ప్రపంచాన్ని అర్థం చేసుకొన్నవారు. మీరంత అజ్ఞానంతో ప్రవర్తించడం నాకేం బాగా లేదు. ......"

"అంటే మీ ఉద్దేశ్యం ప్రకారం గౌరవంగాను, మర్యాదగాను బ్రతుకుతున్న ఆడ పిల్లలకి ప్రేమ లేఖలు వ్రాయటం తప్పులేదంటారు. ఆలోచించండి. ప్రశాంతమైన సరస్సులాఉన్న ఒక స్త్రీ జీవితంమీద రాయి విసురుతే ఆమె గతేం కాను? నా విషయంలో అంతే జరిగింది. లేఖ నాకు వ్రాసి, యడ్రసు మరొకరిది వ్రాశారు రవి. ఇదేమైనా మర్యాదగా ఉందా?"

"ఏమిటీ!" అన్నాను ఆశ్చర్యంగా.

"అవును. లేఖ పూర్తిగా వ్రాసి నా ఫ్రెండు సరళ యడ్రసు వ్రాశారు. నలుగురిలోను నవ్వుల పాలయ్యాను. నా ఆత్మాభిమానం దెబ్బతింది. వెంటనే ఆ లేఖ ప్రిన్సిపాలు గారికిచ్చాను. ఇదేమైనా తప్పా? చెప్పండి. ప్రేమలేఖ వ్రాయడమే తప్పు కాకుండా పై యడ్రసు మరొకరిది వ్రాయడం తప్పుకాదా? చెప్పండి రామంగారూ!" అంది.

నేనేమని సమాధానం చెప్పను? ఈ సంగతి మా కెవ్వరికీ తెలియదే! అలాంటి సందర్భంలో ఆమె రిపోర్టు యివ్వడం అసందర్భంగాదు. ఆమె నిశ్చలంగా నా వైపే చూస్తోంది. కాని ఆ చూపు నాకో సవాలనిపించింది.

"ఒక వేళ మిమ్మల్ని అల్లరిపాలు చేసిన వ్యక్తి రవి కాకుండా మరొక వ్యక్తి అవుతే......"

"అంటే మీ ఉద్దేశ్యం ప్రకారం రవికి యీ విషయంలో ప్రమేయం లేదంటారా?"

"అక్షరాలా రవికేం సంబంధంలేదు. అయినా ఆలోచించండి. రవి మిమ్మల్ని ఎప్పుడైనా యేమైనా అన్నాడా? మీ వెనువెంట తిరిగాడా? మిమ్మల్ని ఎప్పుడైనా గేలి చేశాడా? అటువంటిది మీకొక ప్రేమలేఖ వ్రాసాడంటే మీరేమైనా ఆలోచించా—?"

"మరి ప్రిన్సిపాలుగారి దగ్గర తనే వ్రాసానని ఒప్పుకున్నారు"

"అందులో అబద్ధం ఏమీ లేదు. ఆ లేఖ వ్రాసింది వాడే. కాని ఆ లేఖని మీరు పూర్తిగా చూడలేదు. సరిగా చూస్తే మీకే అర్థం అవును. లేఖ పూర్తిగా రవే వ్రాశాడు. కాని మీపేరు, క్రింద రవి పేరు, యడ్రసు, పైన సరళ యడ్రసు మరొక వ్యక్తి వ్రాశాడు."

"నా కివేం అర్థమవటంలేదు. కొంచెం వివరంగా చెప్పండి"

"ఆ వివరాలు చెప్పడానికే మిమ్మల్నిక్కడకు రమ్మన్నాను. మీకు లేఖ వ్రాసినంత మాత్రంచేతనే అవమానంపొందినట్లు కుమిలిపోయారు. అలాగే ఒక ప్రాణస్నేహితుని జీవితం నాశనమైపోయిందని ఎప్పుడూ కుమిలిపోతున్నాను నేను. స్వతంత్రంగా ప్రవహించే నదికి ఆనకట్ట కట్టినట్లయింది రవి జీవితం. అలాగే మీ యీ సంఘటన రవి పురోభివృద్ధికి అడ్డుపడింది. ఆర్థిక స్తోమత లేకపోయినా బిడ్డ అభివృద్ధికోసం ఆకన్నతండ్రి అష్ట కష్టాలుపడి చదివిస్తూంటే, మీ యీ సంఘటనతో ఆ తండ్రి నేలంట నరికిన మ్రానులా కూలిపోయాడు....."

"అసలు విషయం చెప్పమంటే ఆవేశంగా మాట్లాడతారేమిటండీ రామంగారూ."

"అవును. ఆవేశమే. ఒక్క లేఖ చూడగానే

డాక్టర్ :- మీ నాడి గడియారంవలె ఖచ్చితంగా పని చేస్తున్నది. భయంలేదు.

రోగి :- కాని డాక్టర్, మీరిందాక నా చేయి చూడ్డానికి బదులు నా రిష్టువాచీపై చేయి వుంచారేం?

ఎ. వెంకటరెడ్డి (సిద్దిపేట)

షి జీవితం నాశనమైపోయిందని బాధ పడ్డారే! వాస్తవంగా జీవితం నాశనమైంది రవిది. నేరం ఒకరిది, శిక్ష మరొకరికి. నా యీ బాధ అణుచుకోలేను రాధాదేవి......క్షమించండి. ఆవేశంలో అసలు విషయం మర్చిపోయాను. ఇప్పుడు చెప్తాను వినండి.

"రవి, నేను, రాజా ఒకే రూంలో ఉంటున్నాం. ఒకనాడు బీచిలో మీరు, సరళ మరొక యిద్దరమ్మాయిలు ఉండగా మేం ముగ్గురం మిమ్ములను చూడ్డం తటస్థించింది. రాజా సరళను ప్రేమించానన్నాడు. తనకొక ప్రేమలేఖ వ్రాసి యిమ్మని రవిని అర్థించాడు. ఒక స్నేహితుడుగా సహాయం చెయ్యమన్నాడు. రవి కథకుడు. అలాగే నన్నాడు. ఆరోజు రాత్రే నా సమక్షంలోనే యీ లేఖ వ్రాయబడింది. కాని ఎవరికి సంబోధించేదీ, ఎక్కడకు పంపేదీ, ఎవరు వ్రాసిందీ మాత్రం రవి వ్రాయలేదు. రాజా తన స్వహస్తాలతోనే వ్రాసుకుంటానన్నాడు. అప్పుడు మిత్రుడుగా రవి తన కర్తవ్యాన్ని నిర్వహించాడు. కాని విధి ఎదురైంది. రెండు రోజుల తర్వాత రవి ఒక పుస్తకం తిరిగి ఇవ్వడానికి లైబ్రరీ కెళ్ళినప్పుడు అక్కడ క్లర్కు అందులో కొన్ని కాగితాలు లేకపోవడంచూసి ఆ సంగతి లైబ్రరియన్‌గార్కి రిపోర్టు చేశాడు. ఆయన యితన్ని నానా చివాట్లుపెట్టి ఏభై రూపాయలు కట్టమన్నారు. ఈ పని కూడా రవి చేయలేదంటే మీరు నమ్మరు. ఈ పని రాజా చేశాడు. అసలే డబ్బు లేక బాధపడుతున్న రవి 'యీ పుస్తకంలో కాయితాలెవరైనా చింపారా' అని రాజా నడిగాడు. దాంతో రాజాకు కోపమొచ్చింది. ఇతన్ని ఎలాగైనా అవమానపరచా అనుకున్నాడు. ఎవరికీ సంబోధించని ప్రేమలేఖ దొరికింది. సంబోధన ఒకరికి చేసి, యడ్రసు మరొకరిది వ్రాస్తే యీ లేఖ నలుగురిలోను పడి సంబోధించబడిన వ్యక్తి అల్లరిపాలు అవుతుందనిన్నీ, ఆ వ్యక్తి వెంటనే ప్రిన్సిపాలుకు రిపోర్టు చేస్తుందనిన్నీ, దాంతో రవిమీద ప్రిన్సిపాలుగారు యాక్షను తీసుకుంటారనిన్నీ ఊహించే యీపని చేశాడు. అక్షరాలా అంతే జరిగింది. దానివల్ల రవి జీవితం నాశనమైంది......"

"మరి యీ సంగతి ప్రిన్సిపాలుగారి కెందుకు చెప్పలేదు?" అంది కన్నీళ్ళతో దీనంగా.

"మీ సమక్షంలోనేకదా రవి ప్రిన్సిపాలుగారి కాళ్ళమీదపడ్డాడు. నిజం చెప్పడాని కవకాశమిమ్మని ప్రాధేయపడ్డాడు. కాని ఆ రాతిగుండె కరగలేదు. స్త్రీలే నిజం చెప్తారని అనుకున్నారు. ఆనా డవకాశమిస్తే యీనాడింతవరకూ వచ్చేదేకాదు. ఇదీ జరిగిన కథ."

ఆమె కన్నీళ్ళు తుడుచుకోవడం చూసాను. తిరిగి ప్రారంభించాను.

"అనూరాధగారూ! కాలు జారిన తర్వాత చేసేదేమీలేదు. కాని కాలు జారిందని తెలుసుకుని తిరిగి జారిపోకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలి. జరిగిందానికి మనమేం చెయ్యలేం. విధి వాడి కెదురుగా ఉంది. ఎప్పుడైనా మీకు రవి తలంపువస్తే మటుకు రెండు కన్నీటి బిందువుల్లు రాల్చండి. ఇదే నా ఆఖరి కోరిక. చొరవ తీసుకున్నందుకు మన్నిస్తారని అనుకుంటాను.

అది బీచ్ అని ఆలోచించకుండా "క్షమించండి రామంగారూ" అంటూ భోరున ఏడ్చేసింది అనూరాధ.

ఆమె హృదయం ఎంతో కోమలమైంది అనుకున్నాను. ఆమె తనలో తాను పశ్చాత్తాపపడడం ఆమె కళ్ళలో గ్రహించాను.

"సెలవ్! రామంగారూ!" అని కన్నీళ్ళు వత్తుకుంటూ భారంగా అడుగులు వేస్తూ వెళ్ళిపోయింది అనూరాధ.....

పరీక్షలు దగ్గరపడుతున్నాయి. మృత్యుముఖంలోకి పోతున్నట్లుగా ఉంది నాకు. బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా కష్టపడి చదువుతున్నాం. పరీక్షలైపోయాయి. మిత్రుడు రవిని కలుసుకోడానికి కూడా వీల్లేకుండా నాన్నగారి టెలిగ్రాం చూసుకొని వెంటనే వెళ్ళిపోయాను. రవి దగ్గర నుండి అప్పుడప్పుడు ఉత్తరాలు వస్తూండేవి. కాని కొన్నాళ్ళ తర్వాత వచ్చిన ఒక శుభలేఖ నన్నాశ్చర్యచకితుణ్ణి చేసింది. రవికీ, అనురాధకీ వివాహం. ఉత్తర, దక్షిణ ధ్రువాలు కలిసాయనుకున్నాను. ఏ అనూరాధ ముందైతే అవమానింపబడ్డాడో ఆ అనూరాధనే తనదిగా చేసుకుంటున్నాడు రవి. ★